ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

'పది' ఫలితాల్లో ముందడుగు

- ఎన్‌టిఆర్‌కు ఎనిమిది, కృష్ణాజిల్లాకు పదో స్థానాలు
- గతేడాది కన్నా తగ్గిన ఉత్తీర్ణతా శాతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్, కలెక్టరేట్ (కృష్ణా)

పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఎన్‌టిఆర్ జిల్లా 85.68 ఉత్తీర్ణత సాధించింది. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం 1.08 తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా ర్యాంకింగ్‌లో గతేడాది 13వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 8వ స్థానంలో ఉంది. జిల్లాలో ఉత్తీర్ణత శాతం బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా 27,467 మంది విద్యార్థులు హాజరుకాగా 23,534 మంది ఉత్తీర్ణత సాధించారు. పరీక్షకు మొత్తం బాలుర విభాగంలో 13,938 మంది హాజరుకాగా 11,663 మంది ఉత్తీర్ణత సాధించి 83.67 శాతంగా ఉత్తీర్ణత నమోదైంది. బాలికల విభాగంలో 13,529 మంది హాజరుకాగా 11,872 మంది ఉత్తీర్ణత సాధించి 87.75 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు కన్నా బాలికలు 4.08 శాతం అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో అత్యధికంగా కస్తూరిబాయిపేట నవోదయ హైస్కూల్‌కు చెందిన కొల్లి స్వాతి అత్యధికంగా 598 మార్కులు సాధించింది. ప్రభుత్వ విద్యా పాఠశాలల్లో మైలవరం జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థిని పసుపులేటి నందిని 593 మార్కులతో అత్యధిక మార్కులు సాధించింది.

పదో స్థానంలో కృష్ణాజిల్లా

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కృష్ణాజిల్లా స్థానం కొంత మెరుగుపడింది. 85.32 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే పదో స్థానంలో నిలిచింది. గత రెండు సంవత్సరాలుగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కృష్ణాజిల్లా 11వ స్థానంలో నిలుస్తూ వచ్చింది. మొత్తం 20,776 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17,726 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 10,783 మంది బాలురుకు 8,998 మంది, 9,993 మంది బాలికలకు 8,728 మంది ఉత్తీర్ణత సాధించారు. అయితే (మిగతా 2లో)

సమస్యలకు పరిష్కారం చూపేనా?

- నేడు కృష్ణా డిఆర్‌సి సమావేశం
- మరమ్మతులకు నోచని కాల్వలు
- కాగితాలకే పరిమితమైన ప్రాజెక్టులు
- అధ్వానంగా ఆర్‌అండ్‌బి రహదారులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కృష్ణాజిల్లా సమీక్ష మండలి (డిఆర్‌సి) సమావేశం మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరగనుంది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ డిఆర్‌సికి చైర్మన్‌గా సమీక్ష నిర్వహిస్తారు. 30 అంశాలను ఈ సమావేశానికి ఎజెండాగా తీసుకున్నారు. పది ప్రధాన అంశాలపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రధాన సమస్యలకు ఈ సమావేశంలో చర్చించి ఏ మేరకు పరిష్కారం చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.

వ్యవసాయ ప్రధానంగా ఉన్న కృష్ణాజిల్లాలో రబీలో పండించిన అపరాలకు గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారు. కనీస మద్దతుధరకు మినుములు, పెసలు కొనుగోలు చేస్తాయని ప్రభుత్వం ప్రకటించినా సేకరణ కేంద్రాలు రైతులకు అందుబాటులోకి రాలేదు. ఈ సీజన్‌లో రెండు లక్షల ఎకరాల్లో అపరాలు పంట సాగయింది. పలువురు రైతులు గత్యంతరం లేక అయినకాడకు అమ్ముకున్నారు. మరికొందరు రైతులు మార్కెట్ ధరలు పెరుగుతాయని నిల్వ ఉంచారు. అమెరికా టారిఫ్‌ల వార్ మొదలెట్టిన తర్వాత రొయ్యలు కిలోకి కనిష్ఠంగా రూ. 40 నుంచి గరిష్ఠంగా రూ.100 వరకు ధరలు పతనమయ్యాయి. అపరాలు, రొయ్యలకు కనీస మద్దతు ధర అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాల్సి ఉంది. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇరిగేషన్, డ్రయినేజీ కాలువలకు మరమ్మతులకు నిధులు విడుదలపై ప్రభుత్వం ప్రకటన చేసింది. క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఏడు ఔట్‌ఫాల్ స్లూయిజ్‌లు మరమ్మతులకు రూ.3 వేల కోట్లతో నివేదికలు సిద్ధం అయ్యాయి. భారీ వరదలను తట్టుకునేలా ప్రకాశం బ్యారేజీకి దిగువన పెనమలూరు మండలం చోడవరం, మోపిదేవి మండలం బండికోళ్లలంక వద్ద మరో రెండు బ్యారేజీల నిర్మాణానికి సమగ్ర నివేదిక (డిపిఆర్)లు రూపొందించి పనులు ప్రారంభించాల్సి ఉంది. పల్లె పండుగలో చేపట్టిన సిసి రోడ్డు, గుంతలు లేని రోడ్లు మొదటి దశలో పనులు కొన్ని (మిగతా 2లో)

చైర్‌పర్సన్ కస్తూరిబాయి రాజీనామా

తిరువూరు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం



తీర్మానం పుస్తకంలో సంతకం చేస్తున్న కస్తూరిబాయి

ప్రజాశక్తి-తిరువూరు : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి ఎట్టకేలకు రాజీనామా చేశారు. ఆమె రాజీనామా వ్యవహారానికి ఎట్టకేలకు తెరపడింది. తిరువూరు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం బుధవారం కస్తూరిబాయి అధ్యక్షతన జరిగింది. తాను రాజీనామా చేస్తున్నట్లు తీర్మానం పుస్తకంలో సంతకం చేశారు. అనంతరం వెంటనే సమావేశం నుండి బయటకు వెళ్లిపోయారు. వెంటనే పాలకపక్ష వైసిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు ఆమె రాజీనామాకు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ సంతకాలు చేశారు. దీంతో ఉత్కంఠభరిత వాతావరణం మధ్య ప్రారంభమైన కౌన్సిల్ సమావేశం ఐదు నిమిషాల్లో ప్రశాంతంగా ముగిసింది. కస్తూరిబాయిని కమిషనర్ లోవరాజు కౌన్సిల్ హాల్ నుండి మర్యాదపూర్వకంగా బయటకు తోడ్కొని వెళ్లారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఆదేశంతో చైర్‌పర్సన్ కస్తూరిబాయి రాజీనామా ఆమోదానికి ఈనెల 17న ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అయితే చైర్‌పర్సన్ రాజీనామా చేయకుండానే బయటకు వెళ్లిపోయారు. దీంతో ఆమె రాజీనామా వ్యవహారమంతా నాటకమేనని వైసిపిలోని అసమ్మతి కౌన్సిలర్లు ఆరోపణలకు దిగారు. అంతేగాక తమ కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే వారికి వైసిపి తిరువూరు మండల అధ్యక్షులు తాళ్లూరి నవీన్, సీనియర్ నాయకుడు కలకొండ రవికుమార్ సర్దిచెప్పారు. వచ్చే సమావేశంలో రాజీనామా చేయిస్తామని, అలా చేయించలేకపోతే తాము కూడా పార్టీకి రాజీనామా చేస్తామని చెప్పడంతో అసమ్మతి కౌన్సిలర్లు తమ రాజీనామా (మిగతా 2లో)

లిక్కర్ స్కామ్‌లో బండారం బయటపెడతాం

మంత్రి కొల్లు రవీంద్ర

... వార్త 5లో



మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఉగ్ర దాడిని ఖండిస్తూ నిరసనలు

... వార్తలు లోపలి పేజీల్లో

పంచాయతీ కార్మికుల పోరుబాట

- అరకొర వేతనాలతో ఇబ్బందులు
- నెలల తరబడి వేతనాలు పెండింగ్
- నేడు పవన్‌కళ్యాణ్ వద్దకు రాయబారం



ప్రజాశక్తి-విజయవాడ

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ, స్వచ్ఛ భారత్ కార్మికుల 'పోరు బాట' పట్టారు. దీనిలో భాగంగా ఈ నెల 24న గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ కార్యాలయానికి ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సామూహిక రాయబారం కార్యక్రమానికి ఎన్‌టిఆర్ జిల్లాలోని వందలాది మంది కార్మికులు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని పలు పంచాయతీల్లో యూనియన్ నాయకులు, కార్యకర్తలు వివిధ రూపాల్లో విస్తృత ప్రచారం చేశారు. గ్రామాల్లోని ఆయా పంచాయతీ కార్మికుల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణీ, గ్రూప్ మీటింగ్‌లు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రామవర్పపాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, నున్న, పైడూరుపాడు, అంబాపురం, పి.నైనవరం, కొత్తూరు తాడేపల్లి, వెలగలేరు, కవులూరు, గంగినేని, ఇలప్రోలు, జి.కొండూరు, గొల్లపూడి, మైలవరం, రాయపాడు, విస్సన్నపేట, పెనుగంచిప్రోలు, చిలకల్లు, ధర్మవరపుతండా, కంచికచర్ల, పరిటాల తదితర పంచాయతీల్లో ప్రచారం విస్తృత స్థాయిలో జరిగింది. కార్మికులకు చాలీచాలని జీతాలు, కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, ఇచ్చే అరకొర జీతాలు నెలలు తరబడి పెండింగ్‌లో (మిగతా 2లో)

లూపింగ్ నెట్‌వర్క్‌తో కొండ ప్రాంతాలకు నీరు

క్షేత్రస్థాయిలో మైసూర్ మంచినీటి శుద్ధి ప్లాంట్ నిర్వహణ విధానం పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: కొండ ప్రాంతాలకు లూపింగ్ నెట్వర్క్ డిజైన్‌తో నీటి సరఫరా చేస్తున్నట్లు మైసూరు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ డెవలప్మెంట్ కేజె సింధు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల స్టడీ టూర్‌లో భాగంగా ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో కార్పొరేటర్ల బృందం బుధవారం మైసూర్ నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 84 డివిజన్లు, 9 జోన్లు కలిగిన మైసూర్ కార్పొరేషన్ పరిపాలన విధానం, మంచి నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వివిధ ప్రాజెక్ట్స్ అమలు, పార్కుల నిర్వహణ, కాలుష్య నివారణకు తీసుకున్న చర్యలు తదితర అంశాలతో పాటు ప్రజల సమస్యల పరిష్కార విధానం, సంక్షేమ పథకాలను అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా పలు కార్పొరేషన్ల అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా మైసూర్ రావటం సంతోషకరమని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా విజయవాడ నగరంలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల మాదిరిగానే మైసూర్‌లో కూడా జరుగుతుందని, తాము కూడా విజయవాడ వచ్చి క్షేత్ర స్థాయిలో ప్రాజెక్ట్స్ పరిశీలనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యర్థ పదార్థాల నిర్వహణలో విజయవాడ కంటే ముందంజలో ఉందని అభినందించారు. తదుపరి మైసూర్ రామస్వామి సర్కిల్ నందలి 45 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌నకు కావేరి డ్యామ్ నుండి రావాటర్ పంపింగ్ చేసుకొని ఇక్కడ శుద్ధి చేసి ప్రజలకు రక్షిత మంచినీటిని అందించుడం జరుగుతుందని వివరించారు. ఇదే మాదిరిగా నగరంలోని నాలుగు ప్రదేశాలలో ట్రీట్మెంట్ ప్లాంట్‌లు పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేకంగా కొండ ప్రాంతమైన చాముండి హిల్ ప్రాంత ప్రజలకు లూపింగ్ నెట్వర్క్ డిజైన్ ద్వారా రోజుకు ఎనిమిది గంటల వరకు తాగునీటి సరఫరా అందించగలుగుతున్నారని ఒక మనిషికి 160 లీటర్ల నీరు ప్రతిరోజు అందిస్తున్నారని తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో దాదాపు కొండ ప్రాంతాలు ఎక్కువ ఉండటం వలన ఈ నెట్వర్క్ డిజైన్ అక్కడ అమలుపరిస్తే కొండ ప్రాంతాలలో తాగునీటి సరఫరాలో ఉన్న లోపాలు తీరుతాయని చర్చించారు.



సుందరయ్య పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-విజయవాడ: అజిత్‌సింగ్‌నగర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. 78 శాతం ఫలితాలను సాధించారు. సుమారు 23 మందికిగాపైగా విద్యార్థులు 500 మార్కులు సాధించి ఘన విజయం అందుకున్నారు. సుందరయ్య పాఠశాల విద్యార్థులు 600 మార్కులకుగాను అక్షయ 575, హర్షవర్ధన్ 571, శ్రీహిత 566, కష్ణమోహనం 566 మార్కులు సాధించారు. ముఖ్యంగా సైన్స్‌లో నలుగురు విద్యార్థులు వందకు వంద మార్కులు సాధించినట్లు జిల్లా సైన్స్ అధికారి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మైనం హుస్సేన్ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

'పది' ఫలితాల్లో ముందడుగు

గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే ఈ సంవత్సరం ఉత్తీర్ణతా శాతం 4.73 శాతం తగ్గింది. జిల్లాలో 64 పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి. వీటిలో జిల్లా పరిషత్ 7, ప్రభుత్వ పాఠశాల 1, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల 1, ఎయిడెడ్ 2, ప్రైవేట్ పాఠశాలలు 53 ఉన్నాయి.

సమస్యలకు పరిష్కారం చూపేనా?

ప్రాంతాల్లో పూర్తవ్వలేదు. ఈ క్రమంలోనే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆర్అండ్‌బి రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు, పారిశ్రామిక పురోగతి, ఎస్‌సి, బిసి కార్పొరేషన్ రుణాల మంజూరు, విజన్ 2047లో నియోజకవర్గాల వారీగా తీసుకోవాల్సిన ప్రాధాన్యత అంశాలు, బందరు పోర్టు, గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం తదితర అంశాలను ఈ సమావేశంలో ప్రధానంగా సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది.

చైర్‌పర్సన్ కస్తూరిబాయి రాజీనామా

యోచనను విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో వారం రోజుల తర్వాత బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కస్తూరిబాయి తన పదవికి రాజీనామా చేశారు. చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేస్తానని పార్టీ అధినేత జగన్‌కు ఇచ్చిన మాట ప్రకారం కస్తూరిబాయి నిలబెట్టుకోవాల్సిందేనని వైసిపి నేతలు స్పష్టం చేశారు. దీంతో ఆమె తన చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామాను కౌన్సిల్ ఆమోదించింది. మరోపక్క అసమ్మతి కౌన్సిలర్లలో ఒకరైన మోదుగు ప్రసాద్ వైసిపి నుండి తిరిగి చైర్మన్‌గా ఎన్నిక కావాలంటే ఎన్నికల కమిషనర్ దగ్గర నుండి ఉత్తర్వులు రావాల్సి ఉంది. అప్పటివరకు వైస్ చైర్మన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించే అవకాశం ఉంది.



ఉపాధ్యాయురాలు సుబ్బలక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని ఏకేటీపి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రావి సుబ్బలక్ష్మి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం బుధవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు హాజరై మాట్లాడుతూ రావి సుబ్బలక్ష్మి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. బుధవారం ప్రకటించిన టెన్త్ పరీక్షా ఫలితాల్లో ఎకెటిపిఎం ఉన్నత పాఠశాల విద్యార్థి కె.ప్రణీత్ కుమార్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలన్నింటిలోకెల్లా 592 మార్కులతో అత్యధిక మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ మామిడి శ్రీనివాసరావు, పాఠశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు పింగళి రాయలు, శివ, కష్ణారావు, ప్రకాష్ పాల్గొన్నారు.

ఉగ్రదాడులకు ఐఎఎల్ ఖండన

ప్రజాశక్తి-విజయవాడ : జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడులను ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) తీవ్రంగా ఖండించింది. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ ఒక ప్రకటన చేస్తూ ఉగ్రవాదుల చర్య అనాగరికమైనదని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

టాయ్ లైబ్రరీకి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బాల్యం నుండి ఆటపాటలు, పుస్తక పఠనం ద్వారా వారిలో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయవచ్చని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు శ్రీముఖి అన్నారు. నగరంలోని సర్వోత్తమ గ్రంథాలయంలో టాయ్ లైబ్రరీని ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపి గ్రంథాలయ సంఘం కార్యదర్శి రావి శారద మాట్లాడుతూ ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకుని ప్రతి ఏటా ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తామని, దీంతోపాటు ఈఏడాది టాయ్ లైబ్రరీ ఏర్పాటు చేశామని చెప్పారు. జూన్ 10 వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 - 6 గంటల మధ్య పిల్లలకు వయసుకు తగ్గ ఆట వస్తువులు, బొమ్మలు సజనాత్మక పెంచే పలు ఆసక్తి కరమైన కార్యక్రమాలు, పోటీలు జరుగుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయం సంఘం అధ్యక్షులు కె పట్టాభి రామయ్య, సాహితి వేత్తలు కే సత్యవతి, రష్మి, స్వరూపరాణి, గుమ్మా సాంబశివరావు, పూర్ణచంద్, డి ప్రసాద్, అరసం అరుణ కుమార్, కొప్పర్తి విశాలి, లక్ష్మితులసి పాల్గొన్నారు.



ప్రకటన

మా క్లయింటు డైరెక్టర్స్ స్థల ప్రాజెక్టు ప్రై. లిమిటెడ్, విజయవాడ వారి తరఫున తెలియజేయునది మనగా మా క్లయింటు ఈ క్రింద చూపబడిన ఆస్తులను కొనుగోలు చేయుటకు నిర్ణయించుకున్నారు.

విస్తీర్ణం	R.S.No.	గ్రామం	SRO Limits	ల్యాండ్ యజమాని
1) 52 సెంట్లు	10/2	గూడవల్లి	గుణదల	వేముపల్లి శ్రీకాంత్, సురేష్
2) 59 సెంట్లు	11/4	గూడవల్లి	గుణదల	వేములపల్లి శ్రీకాంత్, సురేష్
3) 34 సెంట్లు	10/4	గూడవల్లి	గుణదల	వేములపల్లి శ్రీనివాస్
4) 34 సెంట్లు	10/4	గూడవల్లి	గుణదల	వేములపల్లి లక్ష్మీనారాయణ
5) 54 సెంట్లు	10/5	గూడవల్లి	గుణదల	వేములపల్లి అనిల్
6) 54 సెంట్లు	10/5	గూడవల్లి	గుణదల	వేములపల్లి సునీల్
7) 93 సెంట్లు	10/3	గూడవల్లి	గుణదల	వేములపల్లి సురేష్
8) 34 సెంట్లు	10/3	గూడవల్లి	గుణదల	వేములపల్లి వెంకట్రామయ్య
9) 11 సెంట్లు	10/1	గూడవల్లి	గుణదల	కొల్లిపర ధన కోటేశ్వరరావు
30 సెంట్లు	8/2	గూడవల్లి	గుణదల	ధనరాజ్
10) ఎ.1.20	10/1	గూడవల్లి	గుణదల	కొల్లిపర ధన కోటేశ్వరరావు ధనరాజ్

ఈ ఆస్తులను మా క్లయింటు కొనుగోలు చేయబోతున్నందున అందుపై (అనగా ఈ భూములపై) ఎవరైనను ఎట్టి అభ్యంతరాలు గానీ, పరిహారాలు గానీ వున్న యెడల ఈ పబ్లికేషన్ వెలువడిన తేదీ నుండి వారం రోజుల లోపు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలియజేయవలసినదిగా కోరటమైనది.

గన్నవరం
ది.23-4-2025

ఎస్.టి.జి.నీరజ,
జి.రవికుమార్,
అడ్వకేట్స్,
సెల్ : 9440 494917

పంచాయతీ కార్మికుల పోరుబాట



సంతకాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు (ఫైల్)

ఉండటం, నిత్యావసర సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, విద్యా, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్‌టిఆర్ జిల్లాలోని 286 గ్రామపంచాయతీల పరిధిలో 2047 మంది కార్మికులు వివిధ రకాల పనులు చేస్తున్నారు. పంచాయతీల్లో పారిశుధ్యం, విద్యుత్తు, వాటర్ సప్లై తదితర పనులు చేస్తుంటారు. పెరిగిన ధరలకనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని, నెలల తరబడి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. బకాయి వేతనాలు అడుగుతున్న కార్మికులను విధుల్లో నుంచి తొలగించడం, బెదిరించటం, ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని అధికారులు మానుకోవాలని, తొలగించిన కార్మికులందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పంచాయతీల వారీగా కార్మికుల్లో వేతనాల హెచ్చుతగ్గులను నివారించాలని కోరుతున్నారు. దశాబ్దాల తరబడి పంచాయతీల్లో పని చేస్తూ అనారోగ్యం పాలయితే వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలను భరించాలని, మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికులకు వేతనాలు పెంచి చెల్లించాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.సుబ్బారావు కోరారు.

ప్రకటన

నా క్లయింటూన్నూ డోర్ నెం.70-6-14/1రు, కోనేరు వారి వీధి, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా వాస్తవ్యులు అయిన అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం గారి కుమారుడు అయిన అడుసుమిల్లి వెంకట సత్యకిరణ్ గారి యొక్క సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటు Republic of India, Hyderabad వారి ద్వారా ది.13.04.2015 పాస్‌పోర్ట్ నెం. **M8095004**ను పొందియున్నారు. అయితే దురదృష్టవశాత్తు నా క్లయింటు ది.10-02-2025 నాడు పడవలరేవు సెంటర్, గుణదల నుండి సంచిలో సదరు పాస్ పోర్ట్ ను తీసుకుని తన ఇంటికి వెళుచుండగా సదరు పాస్ పోర్ట్ ఉన్న కవరు జారి పడిపోయినది. తిరిగి ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు విషయమై చుట్టుప్రక్కల వారిని కూడా విచారించగా సదరు పాస్ పోర్ట్ లభ్యం కాలేదు. అందువలన నా క్లయింటు సదరు విషయమై శ్రీ గుణదల సర్కిల్ ఇన్ స్పెక్టర్ వారి కార్యాలయము నందు ది.23-02-2025 న ఫిర్యాదు చేసియున్నారు. కావున ఇట్టి స్థితిలో సదరు పాస్ పోర్ట్ (పాస్ పోర్ట్ నెం.**M8095004)** ఎవరికైననూ దొరికిన యెడల ఈ ప్రకటన వెలువడిన ఒక వారం రోజులలోగా (7 రోజులు) నాకుగాని, నా క్లయింటుకు గానీ తెచ్చి ఇవ్వగలరు మరియూ తగిన పారితోషికము నా క్లయింటు ద్వారా పొందగలరు. సదరు పాస్ పోర్ట్ ను ఎవరైననూ దుర్వినియోగం చేసిన యెడల చట్టప్రకారము నా క్లయింటు తీసుకొను చర్యలకు బాధ్యులు అగుదురు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచడమైనది.

నామాల కోటేశ్వర రావు, అడ్వకేట్,
#32-10-10/4B, గుమ్మడి వారి వీధి,
మొగల్రాజపురం, విజయవాడ - 520010.
సెల్: 7306967999

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, కృష్ణాజిల్లా, మచిలీపట్నం

ఆర్.సి. నెం. అడ్మిన్ - 9/1019/2024 **ది.21.04.2025.**

ప్రకటన

కృష్ణాజిల్లా, కలెక్టర్ కార్యాలయం, మచిలీపట్నం నందు గల పనికిరాని పేపర్లు / పాత కాగితాలు / పాతా డిస్పోసల్స్ దాదాపు 9 టన్నులు కొనుగోలుకు సీల్డ్ టెండర్లు ది. 23/04/2025 నుండి 02/05/2025 సాయంత్రం 5.00 గంటల వరకు ఆహ్వానించడమైనది. సదరు కొటేషన్ లను కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా రెవిన్యూ అధికారి వారి ఛాంబర్ ముందు ఉంచిన సీల్డ్ బాక్స్ నందు పైన తెల్పిన తేదీలలో, కార్యాలయపు పని దినాలలో సమర్పించ వలసినదిగా కోరడమైనది. నిర్దేశించిన నిర్ణీత గడువులో టెండర్లు కృష్ణా జిల్లా, కలెక్టర్ కార్యాలయం, మచిలీపట్నం నందు దాఖలు చేసిన అర్హత గల దరఖాస్తుదారులను కమిటీ సమక్షములో పరిశీలించి ది. 03.05.2025 వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా రెవెన్యూ అధికారి వారి ఛాంబర్ నందు సదరు అత్యధిక కొటేషన్‌ను కోట్ చేసిన దరఖాస్తుదారుడను సదరు పనికిరాని పేపర్లు/ పాత కాగితాలు/ పాతా డిస్పోసల్స్ అమ్ముటకు చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

సం. /- కె.చంద్రశేఖరరావు
జిల్లా కలెక్టర్ వారి తరుపున కృష్ణా జిల్లా, మచిలీపట్నం

ఉగ్రవాద దాడిపై నిరసనలు



అవనిగడ్డలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న బుద్ధప్రసాద్, తదితరులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పహల్గామ్ (కాశ్మీర్) పర్యాటక ప్రాంతంలో అమాయక పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రవాద దాడిని 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 'తీవ్రంగా ఖండిస్తోంది అని ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ తెలిపారు.స్థానిక మచిలీపట్నం ఎల్ ఐ సి డివిజనల్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ,ఈ హింసాత్మక సంఘటనలో ఎల్ఐసి ఇండోర్ డివిజన్ బ్రాంచ్ మేనేజర్, ఎల్ ఐ సి ఏజెంట్ తో సహా 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు పోయిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతిని, దుఃఖాన్ని కలిగించిం దన్నారు. ఈ పాశవిక చర్య మన శాంతి, మానవత్వం, విలువలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ,ఎల్ రాజ శేఖర్, డి. వాసు, వై. స్వామినాధ్, క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు ఇ. వి. రజని కాంత్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : పహల్గామ్ (కాశ్మీర్) పర్యాటక ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రవాద దాడిని కోడూరు మండలం జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కోడూరు ప్రధాన సెంటర్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కోడూరు మండలం అధ్యక్షులు మర్రె గంగయ్య మాట్లాడారు. **ప్రజాశక్తి-గన్నవరం** : కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా బుధవారం గన్నవరం లో క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు. గన్నవరం జడ్పీటీసీ ఎలిజబెత్ రాణి, వైస్సార్సీపీ ఎంపీటీసీ తిరివిది రవి,వార్డు మెంబర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి దేశం పై జరిగిన కుట్ర అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్ జమ్మూ కాశ్మీర్ పర్యాటక అభివద్ధి సాధిస్తున్న నేపథ్యంలో అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా ఉగ్రవాదులు పాల్పడిన ఈ చర్యను దేశం యావత్తు సమైక్యంగా ఖండిస్తోందన్నారు .

టిడిపి ఆధ్వర్యంలో సంతాపం : కాశ్మీర్లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేసి హత్య చేయడంపై అవనిగడ్డ టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు మెండు లక్ష్మణరావు, ఉప్పాల ప్రసాద్, కోట సాయి పాల్గొన్నారు **ప్రజాశక్తి - గుడివాడ** : జమ్మూ కశ్మీర్లోని ఉగ్రదాడికి నిరసనగా జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సాయంత్రం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జండాను అవనతం చేసారు. పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన్ కార్యదర్శి సాయన రాజేష్ పాల్గొన్నారు.



కోడూరులో...



అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో సంతాపం వ్యక్తం చేస్తున్న నాయకులు



ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-ఉంగుటూరు : శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం, ఎన్టీఆర్ పశు వైద్యశాల, జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో తేలప్రోలు పశు వైద్యశాలలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని టిడిపి మండల అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ లాం ధిభోర ప్రారంభించారు. ఈ శిబిరంలో గొర్రెలు మేకలకు చిటుకు వ్యాధి నివారణ టీకాలు, గేదెలకు, దూడలకు నట్టల నివారణ మందులు వేయడంతో పాటు మరికొన్ని గేదెలకు, ఆవులకు గర్భ కోశ వ్యాధి, సూడి పరీక్షలు నిర్వహించారు. గన్నవరం డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ గోపీచంద్, అల్లాపురం సహాయక సంచాలకులు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్లు, పశు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు .

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : నూతన విద్యా విధానం - 2020పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ జ్ఞాపికలు అందచేశారు. ప్రస్తుత విద్యావిధానంపై నూతన విద్యా విధానం ప్రభావం అనే అంశంపై ఎన్ఈపి సారథి నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఆచార్య దిలీప్, ఎన్ ఈ పి సారథి సమన్వయకర్త డాక్టర్ ఎల్ సుశీల, పరీక్షల నియంత్రణ అధికారి డా. పి వీరబ్రంహాచారి తదితరుల పాల్గొన్నారు.



హోంగార్డుల సంక్షేమానికి కృషి : ఎస్పి



మాట్లాడుతున్న ఎస్పి గంగాధరరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : పోలీస్ శాఖలో అంతర్భాగంగా విధులు నిర్వర్తించే హెూంగార్డ్స్ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ హాలులో హెూంగార్డ్స్ సమస్యల పరిష్కారానికి హెూంగార్డ్స్ దర్బార్ నిర్వహించారు. హెూమ్ గార్డ్స్ వద్ద నుండి వినతులను స్వీకరించి వాటిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క హెూంగార్డు విధులలో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకొని ప్రజలకు మంచి సేవలు అందించాలని, విధులలో మంచి ప్రతిభ కనపర్చి పోలీస్ శాఖ ప్రతిష్ట పెంచే విధంగా పని చేసిన ప్రతి ఒక్కరికీ రివార్డులు ఇస్తామని తెలిపారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క హెూంగార్డు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సును కలిగి ఉండాలని అప్పుడే ఏదైనా అనుకొని ప్రమాదం జరిగినప్పుడు మీ కుటుంబ సభ్యులకు ఆసరాగా 30 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజ్ అవుతుందని తెలిపారు. హెూంగార్డ్స్ కమాండెంట్ విజయవాడ రీజియన్ టి. ఆనంద్ బాబు , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ నిబంధనలు అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి మండలంలో అధికారులు ప్రోటో కాల్ నిబంధనలు పాటించరా..అని కోసూరువారి పాలెం ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం కోసూరువారిపాలెం గ్రామంలో జరిగిన స్కూల్ వార్షికోత్సవానికి, పాఠశాల హెచ్ఎం ప్రోటోకాల్ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. ఎవరో చెప్తే గాని ఎంపీటీసీ సభ్యున్ని వేదిక మీదకు పిలవాలని తెలియదా, గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏవో పాండురంగారావు, డిప్యూటీ ఎంపీడీవో కమిలి త్రిపుర సుందరి, మండల విద్యాశాఖ అధికారి, తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

గర్భిణులకు సీమంతం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఐసీడీఎస్ కంకిపాడు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ పథకంలో భాగంగా కాటూరులో బుధవారం 16 మంది గర్భిణిలకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు ముఖ్య అతిధిగా హాజరై మహిళలకు పసుపు, కుంకుమ, చీర పంపిణీచే శారు. కాటూరు ఆశాజ్యోతి, సూపర్వైజర్ బేబీ సరోజిని, పీహెచ్సీ వైద్యఅ దికారి హిమతేజస్వి, టీడీపీ నాయకుడు వేమూరు శ్రీనివాసరావు, ఆళ్ల శ్రీకాంత్, ఇందిరా పలువురు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి కార్యకర్తల సంక్షేమానికి పార్టీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కషి చేస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో జింకపాలెం గ్రామానికి చెందిన పెద్దసింగు కపారావుకు పార్టీ ద్వారా వచ్చిన ఐదు లక్షల చెక్కును శ్రీనివాసరావు అందజేశారు. టిడిపి కార్యకర్త అయిన పెదసింగు దుర్గారావు ఫిబ్రవరిలో సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మతి చెందగా పార్టీ నుంచి ఇన్సూరెన్స్ మొత్తాన్ని ఆయన కుమారుడు కపారావుకు చెక్కు అందజేశారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కర్ర సుధాకర్, లకనం నాగాంజనేయులు, మెండు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న కనపర్తి, టిడిపి నాయకులు

చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వేసవికాలం నేపథ్యంలో దొంగల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ ఆటోలో మైక్ ప్రచారాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి యజమానులు ఇంటి నుంచి ఎక్కడికైనా దూర ప్రాంతం వెళ్లేటప్పుడు ఇంటిలో బంగారు వస్తువులు నగలు ఉంచి వెళ్ళరాదని సూచించారు. అలాగే ఎవరైనా అపరిచిత వ్యక్తులు గుర్తించిన ఎడల వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. వేసవి సెలవుల్లో భాగంగా చిన్నారులు కాలువలలో, నీటి గుంటలో స్థానాలకు పంపించరాదని తల్లిదండ్రులకు తెలిపారు.

వైసిపి నాయకులు నాగేశ్వరరావు మృతి



ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, వైసీపీ రైతు విభాగం జోనల్ నాయకులు, కడవకొల్లు నరసింహారావు బావ, అవనిగడ్డ రెండవ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యురాలు గొ ళ్ళకష్ణకుమారి భర్త గోళ్ళ నాగేశ్వరరావు(58) బుధవారం మధ్యాహ్నం గుండె నొప్పితో ఆకస్మికంగా మృతి చెందారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కొనసాగుతూ హఠాత్తుగా మరణించడం పట్ల వారి అకాల మరణానికి వైసీపీ నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, జోనల్ రైతు విభాగం నాయకు లు కడవకొల్లు నరసింహారావులు నాగేశ్వరరావు భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు అదేవిధంగా వైసీపీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు నాగేశ్వరరావు భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఆక్రమణల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : అభ్యంతరంకాని ప్రభుత్వ భూముల్లో ఇళు ,, పాకలు నిర్మించుకుని నివాసముంటున్న వారి ఆక్రమణలో ఉన్న భూములు క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం 30 నంబరు జీవో జారీచేసినట్టు ఉయ్యూరు మండల తహసీల్దార్ సురేశ్ కుమార్ తెలిపారు . అభ్యంతరం కాని ప్రభుత్వ భూముల్లో 150 గజాల వరకు బీపీఎల్ లేక ఏపీఎల్ క్యాటగిరి వారు ఉచితంగా క్రమబద్ధీకరించుకోవచ్చని, 150 గజాల పైబడి ఆక్రమణ ఉన్న యెడల ఏపీఎల్ ఫ్యామిలీ వారు నార్మల్ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని, బీపీఎల్ ప్యామిలీ వారు రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం మాత్రమే చెల్లించవలసి ఉంటుందన్నారు. అభ్యంతరం కాని ఆక్రమణల భూములు క్రమబద్ధీకరించుకునే వారు గ్రామ సచివాలయాల్లో అర్జీ దాఖలుచేసుకోవాలని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బాటచారు దాహాన్ని తీర్చేందుకు పది సంవత్సరాలుగా జై భీమ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ గోట్రు నాగబాబు చలివేంద్రం నిర్వహించడం అభినందనీయమని మండల తాసిల్దార్ బి లోకరాజు అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు బస్టాండ్ వద్ద జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రా న్ని బుధవారం తాసిల్దార్ బి లోకరాజు, ఎస్సై జి.వి.వి సత్యనారాయణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 లీటర్ల పైగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.కొల్లిపర పార్థసారథి, కొల్లిపర అనసూయ, విఆర్ఓ వెంకన్న పాల్గొన్నారు.

మినుము కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : మండలంలో డిసిఎంఎస్ ద్వారా మినుము, పెసర కొనుగోలు కేంద్రాన్ని గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్లో బుధవారం ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర మినుము పంట కు క్వింటాల్ కు రూ. 7400 పెసరకు క్వింటాల్ రూ 8682 నిర్ణయించినట్లు తెలిపారు. కావున మండలంలోని రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద సీఎం యాప్లో పేర్లు నమోదు చేసుకుని మద్దతు ధర పొందాలని కోరారు.

ఉపాధి బకాయిలు చెల్లించాలి : సిపిఎం

విజయవాడ : జిల్లాలో ఉపాధి హామీ కార్మికులకు గత 13 వారాలుగా కూలి బకాయిలు చెల్లించకపోవడంతో ఉపాధి హామీ వ్యవసాయ కార్మికులు, పేదలు, ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రకటన విడుదల చేశారు. ప్రతి మండలానికి నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. మండుతున్న ఎండల్లో కూడా కష్టపడి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు బకాయిలు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. వారికి పని ప్రదేశంలో ఇవ్వాల్సిన సౌకర్యాలు ఇవ్వడం లేదని, పైగా చేసిన పనికి కూలి కూడా చెల్లించడం లేదని మండిపడ్డారు. జిల్లాలోని వివిధ మండలాల్లో కార్మికులు చేస్తున్న ఆందోళనలు గమనిస్తే ప్రభుత్వం పేదల పట్ల ఎంత నిర్లిప్తంగా ఉందో అర్థం అవుతుందని పేర్కొన్నారు. ఒకపక్క కార్పొరేట్ సంస్థలకు 99 పైసలకు ఎకరం భూమి కట్టబెడుతున్న తరుణంలో పేదలకు కోట్ల రూపాయలు కూలి బకాయిలు పెట్టడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని, కూలి బకాయిలు వెనువెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పది ఫలితాల్లో బాలికల ప్రభంజనం









ప్రజాశక్తి - గంపలగూడెం : ఈ ఏడాది విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలికల ప్రభంజనం కనిపించింది. గత ఏడాది కంటే ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలు సైతం పోటీ పడ్డాయనడం అతిశయోక్తి కాదు. గంపలగూడెం మండలంలో ప్రైవేటు పాఠశాలలైన లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌కు చెందిన వంగల తులసి 585, కేతేపల్లి సాయి సుప్రజ 585 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయం నుండి మంగొల్లు ప్రవల్లిక 583 మార్కులు సాధించింది. గంపలగూడెం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థి నూతక్కి శిరీష 477 మార్కులు, కనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రేగళ్ల హేమంత్ రెడ్డి 572 మార్కులతో రెండోస్థానం కైవసం చేసుకున్నాడు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉత్తీర్ణత శాతం క్రింది విధంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలైన నెమలి 96.31శాతం, ఊటుకూరు 87.50, అర్లపాడు 100 శాతం, సత్యాల పాడు 92.31, పెనుగొలను 86.15, గంపలగూడెం 85.42, కనుమూరు 96, తునికి పాడు 63.33, కేజీబీవీ పెద్ద కొమెర 97.44 ఏపీ మోడల్ స్కూల్ పెద్దకొమెర 94.94, ఏబీఏం అమ్మిరెడ్డిగూడెం 90.74, ఉత్తీర్ణత శాతం సాధించాయి. ప్రైవేట్ పాఠశాలలు చూస్తే, సిద్ధార్థ హై స్కూల్ ఊటుకూరు 90.74, కేరళ ఈ.ఎం హై స్కూల్ ఊటుకూరు 100శాతం, వివేకానంద విద్యాలయం గొల్లపూడి 100శాతం, శార్వోస్ ఈఎం హై స్కూల్ పెద్ద కొమెర 100శాతం, శ్రీ సరస్వతి, ఈఎం హై స్కూల్, పెద్ద కొమెర, 100శాతం, ఇటిలేంజిల్స్ ఈఎం హై స్కూల్ గంపలగూడెం 100శాతం, శ్రీ గాయత్రి ఈ.ఎం హై స్కూల్ పెద్ద కొమెర 100శాతం గీతాంజలి ఈఎం హై స్కూల్ పెద్ద కొమెర, 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 809 మంది విద్యార్థి,విద్యార్థులు హాజరు కాగా, 752 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు తెలిపారు.

ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రథమ స్థానం పొందిన షేక్ జాస్మిన్, ద్వితీయ స్థానం పొందిన కర్నే రాగనందినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సైదులు, ఉపాధ్యాయులు మహేశ్వర వెంకటేశ్వరరావు, లలితాంబ, బాల్య అభినందించారు. పాఠశాలలో 85 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవంగా 76 మంది ఉత్తీర్ణత సాధించారు మొత్తంగా 89శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.



'కాకతీయ-అపోలో' విజయం

ప్రజాశక్తి - నందిగామ : 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో కాకతీయ - అపోలో విద్యాసంస్థల విద్యార్థులు బుధవారం ఘనవిజయం సాధించారు. యలమంచల నిత్యశ్రీ 600కు గాను 589, ఆనంగి పావని 585, డి.ఉమా దీక్షిత 584 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల నుండి హాజరైన మొత్తం విద్యార్థులు 147 ఉత్తీర్ణులైన వారు 145 ఉత్తీర్ణత శాతం 99శాతం. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చైర్మన్ కాపా రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ కాపాభారతి అభినందనలు తెలిపారు.



'జయ సిద్ధార్థ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నందిగామ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నందిగామ జయ సిద్ధార్థ్ స్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరచారని పాఠశాల ప్రిన్సిపాల్ పాములపాటి రమేష్ బుధవారం తెలిపారు. పాఠశాల అన్నా చెల్లెలు ఉప్పాతోల్ల అక్షయ 580/600, ఉప్పాతోల్ల. వినయ్‌కుమార్ 580/600 మార్కులు సాధించారని తెలిపారు. గాలేటి.సాయి సాత్విక 575/600, ఏడుగురు విద్యార్థులు 500 పైన మార్క్స్ సాధించారని తెలిపారు.

నారాయణ ఈ - టెక్నో స్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి- నందిగామ : నారాయణ ఈ - టెక్నో స్కూల్ విద్యార్థి ఎస్ పార్థుకిరణ్ 600/593 మార్కులతో ప్రథమస్థానం, 592 మార్కులతో సిహెచ్.జాహ్నవి రెండోస్థానం, 590 మార్కులతో జి.శ్రీకృష్ణ మూడో స్థానం సాధించారు. 21 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారు. 44 మంది విద్యార్థులు 500కు పైగా సాధించారు. ప్రిన్సిపాల్ కుమార్ స్వామి విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య ఈ - టెక్నో స్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి - నందిగామ : శ్రీ చైతన్య ఈ - టెక్నో విద్యార్థిని డి.నిహారి కాత్యాయని 594 మార్కులతో నందిగామ టౌన్ ఫస్ట్ సాధించారు. 592 మార్కులతో జయ స్నేహిత రెండోస్థానం, 591 మార్కులతో మహేంద్ర మూడోస్థానం సాధించారు. 166 మందికి 100 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ప్రిన్సిపాల్ రమేష్ పవార్ మాట్లాడుతూ నందిగామ శ్రీ చైతన్య బ్రాంచ్‌కు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్న మొదటి సంవత్సరమే టౌన్ ఫస్ట్ సాధించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టౌన్ ఫస్ట్ సాధించిన సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ పవార్ ఆధ్వర్యంలో పట్టణంలో విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల వద్ద బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

బాలికోన్నత పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత



ప్రజాశక్తి - తిరువూరు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని కొంకిమళ్ళ తపస్వి 568 మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. పాఠశాల నుండి మొత్తం 104 మంది బాలికలు పరీక్షకు హాజరు కాగా 78 మంది ఉత్తీర్ణులై 75 శాతం ఉత్తీర్ణతను సాధించారని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు తెలిపారు. నాగ లిఖిత, టి.శరణ్య 542 మార్కులతో పాఠశాల ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. 500 పైగా మార్కులు 13 మంది సాధించగా తెలుగు, 100, హిందీ 94, ఇంగ్లీష్ 95, లెక్కలు 94, సైన్స్ 98, సోషల్ 100 మార్కులతో ప్రతి సబ్జెక్టులో అత్యధికంగా సాధించారన్నారు. 568 మార్కులు సాధించిన తపస్విని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీనిధి టెక్నోస్కూల్ విజయదుందుభి

తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. దారా శ్రీ వర్షిత 581 మార్కులు సాధించి ప్రథమ, సిహెచ్.చరిష్మా 580 మార్కులతో ద్వితీయ, ఎస్.అఖిల్ రాజ్ 574 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకట్ నారాయణ తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు కరెస్పాండెంట్ ఎం.కిషోర్ బాబు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.



కస్తూరిబా విద్యార్థుల విజయభేరి



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగా పురం కస్తూరిబాయి గాంధీ విద్యాలయ విద్యార్థులు ప్రభం జనం సృష్టించారు. 37 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 35మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో కాళింగి దివ్య 557/600 పాఠశాలలో మొదటి స్థానం, దేరంగుల శైలజ 546/600 సాధించారని ప్రిన్సిపాల్ ఎం.శ్యామల తెలిపారు.

మైలవరం మండలంలో 82.49 ఉత్తీర్ణత





ప్రజాశక్తి - మైలవరం : పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో మండలంలో 82.498 శాతం పాస్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎల్.బాలు తెలిపారు. మొత్తం 1,017 మంది పరీక్షలు రాయగా 839 మంది పాసైనట్లు పేర్కొన్నారు. గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని పి.నందిని 593 మార్కులు, చైతన్య పాఠశాలకు చెందిన వి.వర్షిత్ 597 మార్కులు సాధించారన్నారు. బాలురు 80.206, బాలికలు 84.596 శాతం పాస్ అయినట్లు ఎంఇఒ తెలిపారు. బాలికలు ప్రభుత్వ పాఠశాలలో చదివి 593 మార్కులు సాధించిన నందిని హెచ్ఎం లక్ష్మీ, విద్యా కమిటీ చైర్మన్ బాబూరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, 597 మార్కులు సాధించిన వర్షితను పలువురు అభినందించారు.

'గీతాంజలి' ప్రభంజనం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో రెడ్డిగూడెం గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 550 మార్కులకు పైబడి సాధించిన వారు 18 మంది, 500 - 550 మార్కులు సాధించి వారు 23 మంది ఉన్నారు. వీరిలో అడపా తేజస్వి 586/600, రేగళ్ళ చెన్నకేశవ రెడ్డి 584/600, కోసూరి షణ్ముఖరాం అఖిల్ 579/600, కుమ్మరి సాత్విక్ 577/600, తుపాకుల పూజిత భార్గవి 572/600 మార్కులు సాధించి మండలంలో మొదటి ఐదు స్థానాలు సాధించారని ప్రిన్సిపాల్ జి.మల్లికార్జున రెడ్డి, కరెస్పాండెంట్ కె.కోటిరెడ్డి తెలిపారు.







'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలో మరోసారి పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య టెస్ట్ క్లాస్ విద్యార్థులు సత్తా చాటారు. 92 మందికి గాను 91 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఐనాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు మరొకసారి తమ ప్రతిభను చాటుకున్నారని మొదటి స్థానాన్ని రవాడ జస్మిత 593 మార్కులతో, రెండో స్థానాన్ని తడికమల్లి లక్ష్మీ స్వాతి 558 మార్కులతో, మూడో స్థానాన్ని నెమలి కంటి పూర్ణ గోపీశాంత్ 586 మార్కులతో అత్యధిక ఉత్తీర్ణతను సాధించారని తెలిపారు. 595 మార్కులకు పైగా 1,580 మార్కులు పైగా 9 మంది, 550 మార్కులు పైగా 23 మంది, 500 మార్కులు పైగా 55 మంది విద్యార్థులు విజయకేతనాన్ని ఎగరవేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజీఎం మురళీకృష్ణ ఆర్య వినోద్ కోఆర్డినేటర్ సురేష్ విద్యార్థులు అభినందించారు.

కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల

విద్యార్థుల విజయభేరి



మండల స్థాయిలో 581 మార్కులతో పాటు ప్రథమ స్థానం 87శాతం ఉత్తీర్ణతతో పాటు, 10వ తరగతిలో విద్యార్థి నులు మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం లో విజయభేరి మోగించారు. ప్రథమ స్థానంలో దేవం కొండ జ్యోత్స్న 581 మార్కులు, మిరియాల వెంకట నాగ మనస్విని 580 మార్కులతో ద్వితీయ స్థానం, బండి యశస్విని 577 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. విజయఢంకా మ్రోగించిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు బి.పద్మలత, ఉపాధ్యాయులు సత్కరించి పుస్తకాలు, బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తమ విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్ష మేరకు చదువుకుని, ఉపాధ్యాయులు అందించిన సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ట్రైబల్ అండ్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉత్తీర్ణత

మండలంలో 5 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 314 మంది విద్యార్థులకు గాను 243 మంది ఉత్తీర్ణులయ్యారు. 183 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేదు. మండల పరిధిలోని రెండు ట్రైబల్ అండ్ బిసి రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థులు 109 మందికి గాను 106 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 03 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేదు. 19 ప్రయివేట్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు 784 మందికి గాను 745 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాల ఉత్తీర్ణత శాతం 67శాతం కాగా, ట్రైబల్ అండ్ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 97శాతం, ప్రవేట్ పాఠశాలల ఉత్తీర్ణత శాతం శాతం 93శాతంగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించినవారు దేవరకొండ జోత్స్న 581 మార్కులు ఎం.నాగమనస్విని 580 మార్కులు ఇద్దరూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కొండపల్లి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో జి.ధర్మేశ్వరి 557 మార్కులు సాధించారు. బీసీ వెల్ఫేర్ పాఠశాలలో 579, ప్రైవేటు పాఠశాలలో శ్రీ చైతన్య విద్యార్థి రవడ జస్మిత 593, ఆక్స్ ఫర్డ్ విద్యార్థి ఎస్‌కె నఫియా నాజ్ 590 మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారులు, ఎమ్ఇఒ 1 సిహెచ్.పుష్పలత, ఎంఇఒ 2 ఎం.వీరస్వామి అభినందనలు తెలిపారు.





లిక్కర్ స్కామ్‌లో బండారం బయటపెడతాం :



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కుల్ని హరించి, అడ్డగోలుగా తప్పులు చేసిన వారు ఏదో ఒక రోజు చట్టం ముందు దోషిగా నిలబడడం తథ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహిం చిన విలేఖర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వైసీపీ నేతల ఐదేళ్ల అరాచకాలన్నీ ఒక్కొక్కటి బయటపడు తుండడంతో.. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకు కుట్రలు చేస్తున్నరన్నారు. ఈస్కాములో ఉన్న అసలు బిగ్ బాస్ గుట్టు కూడా త్వరలోనే బయట పెడతాం అన్నారు. మద్యం స్కాం వెనుక చాలా మంది హస్తం ఉందని కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుండి చెబుతూనే ఉన్నాం అని గుర్తు చేశారు.ఇప్పటికే స్కాం వివరాలను శ్వేతపత్రం ద్వారా బయటపెట్టాం అని నిన్నటి వరకు వైసీపీలో నెం.2గా ఉన్న విజయసాయిరెడ్డి మద్యం స్కాం రాకెట్ మొత్తాన్ని బయటపెట్టడంతో వైసీపీ నేతల వెన్నులో వణుకు మొదలైందన్నారు. ఇదే కేసులో రాజ్ కసిరెడ్డి అరెస్టయ్యారని అయినా వైసీపీ నేతలు సిగ్గులేకుండా రాద్ధాంతం చేస్తున్నరాన్నారు. అరెస్టులను రాజకీయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

మట్టి మాఫియాపై చర్చకు సిద్ధమా ..?

పేర్ని నానికి, మంత్రి కొల్లు రవీంద్ర సవాల్

బియ్యం మాయం కేసులో ఆరు నెలలు పారిపోయిన పేర్ని నాని నేడు మట్టి మాఫియా అంటూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మట్టి మాఫియాపై పేర్ని నాని జిల్లా కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేయడంపై మంత్రి రవీంద్ర స్పందించారు. మీ హయాంలో జరిగిన మట్టి తవ్వకాలకు సంబంధించి గూగుల్ మ్యాప్స్ ఉన్నాయని నీ గోడౌన్ నిర్మాణానికి మట్టి ఎక్కడిదో చెప్పాలన్నారు. అవసరమైతే గ్రామస్తుల మధ్య చర్చకు రావాలని పేర్ని నానికి మంత్రి రవీంద్ర సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

'కొమ్మారెడ్డి, సెయింట్ జాన్స్' విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చాటిన కొమ్మారెడ్డి విద్యార్థులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ సాబు జాన్ ఝాన్సీ సాబు అభినందించారు. అలాగే బంటిమిల్లి కొమ్మారెడ్డి హైస్కూల్‌లో కూడా ఐదు వందల మార్కులకు పైగా అధిక శాతం విద్యార్థులు సాధించారని స్కూల్ డైరెక్టర్ కిషోర్ అన్నారు.



సెయింట్ జాన్స్ విద్యార్థులు

శ్రీశ్రీనివాసలో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పదవతరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీశ్రీనివాస అక్షరాలయం విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించి విజయభేరీ మోగించారు. జి అనూష 587 మార్కులు సాధించింది. ఉత్తీర్ణ సాధించిన వారిలో ఎక్కువమంది 550 పైగా మార్కులు సాధించారని విద్యార్థుల కషి, పట్టుదల, ఉపాధ్యాయుల నిబద్ధత, తలితం డ్రుల సహకారల ఫలితంగా ఉత్తమ ఫలితాల సాధించామని విద్యాసంస్థల డైరెక్టర్ పరుచూరి శ్రీనివాసరావు తెలిపారు.



అనూషను అభినందిస్తున్న విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్, నీలిమ

పది పరీక్షల్లో జడ్‌పి విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జెడ్పిహెచ్ఎస్ వడ్లమన్నాడు విద్యార్థిని సింగంశెట్టి నాగలక్ష్మి సంజన 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. జడ్.పి.హెచ్.ఎస్ పెంజెంద్ర విద్యార్థిని ఆర్ అక్ష 600 మార్కులకు గాను 572 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల అంగలూరు విద్యార్థిని అబ్దుల్ ఖతీజ తాహిర 600 మార్కులుకు గాను 571 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ 1 జీ జగన్ మోహన్ రావు ఎంఈఓ 2 జి గోపాల రావు అభినందించారు. వడ్లమన్నాడు హై స్కూల్ విద్యార్థిని మండల ప్రథమ స్థానం సాధించిన పట్ల ఆ గ్రామ సర్పంచులు కంటి కెల జ్యోతి లత, రేమెల్లి తాతబ్బాయి అభినందనలు తెలిపారు.అలాగే గుడ్లవల్లేరు ఎ. ఎ. ఎన్.ఎం అండ్ వి. వి.ఆర్. ఎస్.ఆర్ స్కూల్ నుండి 80 మంది విద్యార్థులు హాజరు కాగా 79 మంది విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. వత్తు మిల్లి తరుణ్ 579 మార్కులతో స్కూల్ ప్రథమ స్థానం సాధించారు. మంచి ఫలితాల ను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ శ్రీనివాసమూర్తి ప్రిన్సిపాల్ లీనా లు అభినందించారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 92 శాతం ఉత్తీర్ణతతో అగ్రభాగాన నిలిచాయని మండల విద్యాశాఖ అధికారి జె సాంబశివరావు అన్నారు. మండలంలో 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గాను 417 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా 336 మంది ఉత్తీర్ణత సాధించారని అత్యధికమంది 500 పైబడిన మార్కులు సాధించారని అన్నారు. మండలంలో ఇందుపల్లి పాఠశాలకు చెందిన దుబ్బాకుల దుర్గా యశ్వంత్ 591 మార్కులు సాధించి మండలం లో ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు.

బాపులపాడు మండలంలో హేమంత్ సాయికుమార్ కు ప్రథమస్థానం



ప్రజాశక్తి-గన్నవరం : బాపుల పాడు మండలంలోని రంగన్న గూడెంకు చెందిన దేవరకొండ హేమంత్ సాయి కుమార్ వీరవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతూ 580 మార్కులతో ప్రథమ స్థానం సాధించాడు. హేమంత్ సాయికుమార్ బాపులపాడు మండలంలో ప్రథమస్థానం సాధించటం పట్ల నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి తదితరులు అభినందనలు తెలిపారు.

ఉయ్యూరు జడ్పీ స్కూల్ విద్యార్థినికి 577 మార్కులు



ప్రజాశక్తి-ఉయ్యూరు : పదవతరగతి పరీక్ష ఫలితాల్లో ఉయ్యూరు విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ అఫ్రిన్ సుల్తాన 577 మారు ్కలు సాధించి మండల ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్గా నిలిచింది. ఏపీటీడబ్ల్యు ఆర్ బాయస్ హైస్కూల్ విద్యార్థి బి వెంకటసాయి 552, ఆకునూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని జె గాయత్రి 551 మార్కులు సాధించారు. మండల పరిధిలో పరీక్షకు హాజరైనవారిలో 65 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు డీవైఈఓ పద్మారాణి తెలిపారు.

సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో 95 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా, సాంఘిక సంక్షేమశాఖ పరిధిలో నడపబడుచున్న (21) ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సాంఘిక సంక్షేమ వసతి గహాల నుండి మొత్తం 134 మంది విద్యార్థిని /విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 127మంది ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా ఎస్. సి. సంక్షేమం, సాధికారిత అధికారి షాహిద్ బాబు షేక్ తెలిపారు .అలాగే 16 వసతి గహాల్లో విద్యార్థిని /విద్యార్థులు వంద శాతం (100%) ఉత్తీర్ణత సాధించారన్నారు. కోడూరు, బాలికల హాస్టలోని విద్యార్థిని బొమ్మిడి తేజ 600/572, కొక్కిలగడ్డ భావన 600/570, డోకిపర్రు, బాలికల హాస్టల్లోని ఎస్.బేగం 600/566 మార్కులు సాధించారన్నారు.

ఫోటో, లక్ష్మీ ప్రసన్న,

గన్నవరం మండలంలో రెండవ స్థానంలో లక్ష్మీ ప్రసన్న,



ప్రజాశక్తి-గన్నవరం : పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో కేసరపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యార్లగడ్డ శ్రీ లక్ష్మీ ప్రసన్న 572/600 మార్కులు సాధించి మండల స్థాయి లో రెండో స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో ఈ విజయం సొంతం చేసుకున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి జడ్పీ హెచ్ స్కూల్‌కు చెందిన జ్యోతిక 600 మార్కులకు గాను 573 సాధించింది. అలాగే పెందూరు వి సాయి లక్ష్మి దుర్గ 600 కి గాను 579 సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. చోరంపూడి జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి బి రామ్ తేజ 600 కి గాను 574 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ బాల త్రిపుర సుందరి ఎంఈఓ 2 వెంకటేశ్వర్లు అభినందించారు.

తోట్లవల్లూరు మండలంలో...

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 178 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని అందులో 110 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల ఎంఈఓ జి వెంకటేశ్వరరావు తెలిపారు. తోట్లవల్లూరు, వల్లూరు పాలెం, పెనమకూరు, దేవరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లోని విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సిహెచ్ బాల భవ్య శ్రీ 547 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, వల్లూరు పాలెం ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థిని ఒడుగు కీర్తన 535 మార్కులతో మండలంలో రెండవ స్థానం సాధించిందని, వల్లూరు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన నూతలపాటి హరిప్రియ 533 మార్కులతో మండలంలో తతీయ స్థానం సాధించిందని ఎంఈఓ తెలిపారు.

మత్స్యకార బాలుర వసతి గహం విద్యార్థుల ప్రతిభ





ప్రజాశక్తి-మోపిదేవి : పదవ తరగతి ఫలితాలలో మోపిదేవి మండల పరిధిలోని మత్స్యకార బాలుర వసతి గహం విద్యార్థులు ఉత్తమఫ లితాలు సాధించారు. వసతి గహంలోని 15 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. చెన్ను ఆకాష్ 526 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, చేన్ను అయ్యప్ప 507 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థులను వసతి గహం వార్డెన్ కుంభా లంకేశ్వరరావు, సిబ్బంది ప్రశంసించారు.

బుద్ధ విగ్రహాలకు స్వాగతం



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : థాయిలాండ్ నుండి వచ్చిన బుద్ధ విగ్రహాలకు మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బుధవారం స్వాగతం పలికారు. బుద్ధ ప్రాజెక్టులో భాగంగా ఘంటశాలలో ఏర్పాటు చేసేం దుకు థాయిలాండ్ నుండి వచ్చిన బుద్ధ విగ్రహాలకు మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించే బౌద్ధుని ఆశయాలకు అనుగుణంగా ప్రజలంతా నడచుకోవాలని ఆకాంక్షించారు. సమస్త జీవరాశిపైనా బుద్ధుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బుద్ధ భగవానుడి విగ్రహం ఎక్కడ ఉంటే అక్కడ ప్రశాంత వాతావరణం కనిపిస్తుందన్నారు.



బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా న్యాయమూర్తుల ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు శుభాకాంక్షలు తెలిపారు.

గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా మనోహర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా సింహాద్రి మనోహర్ బుధవారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు అధికా రులు, మున్సిపల్ ఉద్యో గులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రభుత్వ సేవలు ప్రజలు స్పందించడంలో కషి చేస్తానని కమీషనర్ మనోహర్ తెలిపారు. తొలుత స్పెషల్ ఆఫీసర్ గుడివాడ పురపాలక సంఘం, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జి బాలసుబ్రహ్మణ్యంను మర్యాద పూర్వకంగా కలిశారు.



మనోహర్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

పెదకళ్లేపల్లి ఆలయ హుండీ ఆదాయం రూ.5.30 లక్షలు

ప్రజాశక్తి-మోపిదేవి : ఎస్టేట్ దేవాలయముల పరిధిలో గల మోపిదేవి మండలం, పెదకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయంలో గల హుండీలను బుధవారం లెక్కించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో మచిలీపట్నం డివిజనల్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఆలయంలోని 8 హుండీలను తెరచి లెక్కించారు. 287 రోజులుకు గాను 5,30,372 రూపాయల నగదు, 2 గ్రాములు బంగారం లెక్కింపులో వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆలయ, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట దగ్ధం



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొటికలపూడి గ్రామంలో బుధవారం సుమారు 15 నుంచి 25 ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతైన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన జరిగిన విధానంపై పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పేలి పంట కాలిపోయినట్లు గా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా రూ.3 నుండి 4 లక్షల మధ్య ఉంటుందని రైతులు తెలిపారు. కొద్ది రోజుల్లో చేతికి వచ్చే పంట కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు లబోదిబో మంటున్నారు. ఇబ్రహీంపట్నం సిపిఎం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.

ఉగ్రవాద దాడులకు ఖండనగా ర్యాలీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జమ్ము కాశ్మీర్ ఉగ్రవాద దాడులలో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వైసీపీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ బుధవారం రాత్రి నిర్వహించారు. ఇబ్రహీంపట్నం గాంధీ బొమ్మ వద్ద కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. అనంతరం రింగ్ చుట్టు శాంతి ర్యాలీ చేశారు. ఉగ్రవాదం నశించాలి, శాంతి వర్ధిల్లాలి, భారత మాత కు జై అంటూ నినాదాలు చేశారు. దాడులకు పాల్పడిన ఉగ్ర వాదులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సుప్రజ, తదితరులు

ప్రజాశక్తి - తిరువూరు : లేబర్ కొడ్స్ వ్యతిరేకిస్తూ మే 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎన్‌సిహెచ్ సుప్రజ పిలుపునిచ్చారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు మండల విస్తృత సమావేశం బుధవారం జరిగింది. దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. కార్మిక పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ రూపొందించటం దుర్మార్గం అన్నారు. వాటి రద్దు కోసం కార్మి క వర్గం కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాడాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిల్డింగ్ యూనియన్ అధ్యక్షులు నల్లగొర్ల బద్రి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి నాగ మణి, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు చాపలమడుగు నాగరాజు, మారిపోగు నాగ రాజు, సిఐటియు ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి : సిఐటియు



మాట్లాడుతున్న ఎ. వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - విస్సన్నపేట : కార్మిక హక్కుల సాధన కోసం ఐక్యతతో నిర్వహించే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర రావు కోరారు. స్థానిక శ్రీరామ్ మూర్తి ఆటో వర్కర్ యూనియన్ ఆఫీసులో సిఐటియు మండల కమిటీ సమావేశం బుధవారం ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తూ తీసుకొస్తున్న జీవోలను లేబర్ కోడ్‌ను రద్దు చేస్తూ తీసుకొస్తున్న జీవోలకు వ్యతిరేకంగా మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సమ్మెలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా, తాపీ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు సెక్రెటరీ పోతురాజు శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు గంజినబోయిన రాము, సగుర్తి శ్రీనివాసరావు పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ జమలయ్య శ్రీరా మ్మూర్తి ఆటో వర్కర్ యూనియన్ నాయకులు గోనెల మురళి సిఐటి యు మండల కమిటీ సభ్యులు రసూల్ మంగపతి పాల్గొన్నారు.

బెజవాడ రాజారావు హైస్కూల్ ప్రభంజనం





ప్రజాశక్తి - భవానీ పురం : బెజవాడ రాజారావు హైస్కూల్ విద్యార్థి సంగిరెడ్డి గురు కార్తికేయ 590/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడు. విశ్వనాధుల రిషిత 575, మల్లవరపు ప్రణవి 565 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సంవత్సరం 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 46 మంది విద్యార్థులు పాసయ్యారు. వారిలో 43 మంది విద్యార్థులు 80 శాతం సాధించినట్లు స్కూల్ కరెస్పాన్డెన్స్ బెజవాడ రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభివరించారు. తెలుగులో ముగ్గురికి 100/100, లెక్కల్లో ఒకరికి 100, సైన్సులో ఒకరికి 100 మార్కులు సాధించారు. 14 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు వచ్చాయని స్కూల్ సెక్రటరీ బెజవాడ శ్యాం ప్రకాష్ తెలిపారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న విద్యార్థులను అభినందించారు.



అత్యుత్తమ ఫలితాలు సాధించిన విజ్ఞాన్ విద్యార్థులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనపర్చారని సెక్రటరీ, కరెస్పాండెంట్ తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్కూల్ ఫస్ట్ 588 మార్కులతో ఇద్దరు విద్యార్థులు షేక్ రేహాన్ మరియు షేక్ ఒమర్ ఫారూక్ సాధించారని, స్కూల్ సెకండ్ 587 మార్కులు ఇద్దరు విద్యార్థులు తోట బిందుశ్రీ మరియు పఠాన్ అబ్దుల్ కరీం ఖాన్, స్కూల్ థర్డ్ 584 మార్కులు ఇద్దరు విద్యార్థులు మోరే హారిక మరియు ధనిశెట్టి లక్ష్మీ వెంకట నారాయణ సాధించారని, 16 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారని, 38 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని, మొత్తం 87 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 98శాతం ఉత్తీర్ణతా శాతంతో 85 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి విద్యార్థులను అభినందించారు.

సత్తాచాటిన 'తపోవన్' విద్యాలయం

పట్టణంలో తపోవన్ ప్రైవేటు విద్యాలయం అంచెలంచెలుగా ఎదుగుతుంది. మూడు సంవత్సరాల క్రితం పదో తరగతికి అనుమతులు తెచ్చుకున్న తపోవన్ ప్రైవేటు విద్యాలయం వంద శాతం ఉత్తీర్ణతను సాధించింది. ప్రస్తుతం పదోతరగతి మూడో బ్యాచ్‌లో పట్టణంలో ఒక్కటి, రెండు స్థానాలలో ర్యాంకులను కైవసం చేసుకోవడమే కాకుండా ఈ సంవత్సరం కూడా నూరు శాతం ఉత్తీర్ణతను సైతం సాధించింది. తపోవన్ ప్రైవేటు విద్యాలయం జగ్గయ్యపేట ప్రాంతంలో తపోవన్ ప్రైవేటు విద్యాలయం డైరెక్టర్ లు మందాడపు రాధాకష్ణ, మందాడపు శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ మందాడపు సుదీర్ విద్యార్థులను అభినందించారు.

గ్రంథాలయాలను పరిరక్షించుకుందాం

27న పునర్వికాస ఉద్యమ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణలో నేతలు



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అంతరించిపోతున్న మాతృభాష, గ్రంథాలయాలకు పూర్వ వైభవం కోసం ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం), ప్రచురణ కర్తల సంయుక్త నిర్వహణలో ఈ నెల 27 న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ పునర్వికాస ఉద్యమం రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక బుక్ ఫెస్టివల్ సొసైటీ గ్రంథాలయంలో విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ విజ్ఞానానికి మనోవికాసానికి తోడ్పడే గ్రంథాలయ వ్యవస్థకు నిధులు లేక, కొత్త పుస్తకాలు లేక సిబ్బంది నియామకాలు లేనందున ప్రజలు గ్రంథాలయాలు లకు వెళ్లడానికి సంకోచిస్తున్నారని, ప్రజలు చెల్లిస్తున్న ఆస్తి పన్నుల్లో 8 శాతం ఉన్న గ్రంథాలయాల సెస్సును ఖర్చు పెట్టడం లేదన్నారు. ఈ తరుణంలో చేస్తున్న ఉద్యమానికి తోడ్పాటు అవసరం ఉందని అన్నారు. ఎంబికె కార్యదర్శి కాట్రగడ్డ స్వరూపరాణి, పుస్తక ప్రచురణ కర్తల ప్రతినిధి లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ నెల 27న నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సులో కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీతలు, రచయితలు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని, విద్యా సాంస్కృతిక రంగం గ్రంథాలయ సమస్యలపై ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్టు గుర్తుచేశారు. కార్యక్రమ బ్రోచర్‌ను విడుదల చేశారు. అరసం జిల్లా ప్రధాన అధ్యక్షులు కొప్పర్తి రాంబాబు, కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్, పల్లవి వెంకట నారాయణ, మువ్వల సుబ్బరామయ్య, జేపీ ప్రసాద్, జయప్రకాష్, సాహితి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 'సారంగపాణి' చిత్ర బృందం సందడి



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో సారంగపాణి జాతకం చిత్ర బృందం సందడి చేసింది. ఈ నెల 25న మంచి ఎంటర్‌టైన్మెంట్ మూవీగా ప్రేక్షకులను అలరించేందుకు సారంగపాణి జాతకం చిత్రం మీ ముందుకు వస్తుందని హీరో కం కమెడియన్ ప్రియదర్శి తెలిపారు. సారంగపాణి చిత్రం తన జీవితంలో ఒక మైలురాయిగా మిగిలబోతుందని, తమ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. విజయవాడ గవర్నర్ పేటలోని హవేలీ మల్టీక్యూజిన్ హోటల్లో సారంగపాణి జాతకం చిత్రం ప్రమోషన్స్‌లో భాగంగా ఆ చిత్ర బృందం సందడి చేసింది. తొలుత హీరో కం కమెడియన్ ప్రియదర్శి, హీరోయిన్ రూప, దర్శకుడు ఇంద్రగంటి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హీరో ప్రియదర్శి మాట్లాడుతూ... సారంగపాణి చిత్రం తన జీవితంలో ఒక మైలురాయిగా మిగిలిబోతుందన్నారు. స్టోరీ విన్నంతసేపు నవ్వుకుంటూనే ఉన్నానని, ఈ చిత్రంలో వెన్నెల కిశోర్ కామెడీ చాలా బాగుంటుందన్నారు. ఈ నెల 25న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని చెప్పారు. నిజజీవితంలో తాను జాతకాలను నమ్మనని, ఇంద్రగంటి దర్శకత్వంలో నటించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం హీరోయిన్ రూప మాట్లాడుతూ... తాను విజయవాడ అమ్మాయిని అని, ఈ చిత్రంలో నటించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విజయవాడ అమ్మాయిలకు చాలా ట్యాలెంట్ ఉందని, ప్రేక్షకులు ప్రోత్సహిస్తే చాలామంది హీరోయిన్లు ముందుకు వస్తారన్నారు. డాక్టర్‌గా, యాక్టర్‌గా రెండు బ్యాలెన్స్ చేసుకుంటున్నానన్నారు. అనంతరం దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ మాట్లాడుతూ తనకు పేరు తెచ్చిపెట్టిన సినిమా కమర్షియల్‌గా జెంటిల్ మాన్ అని, ఇప్పుడు వచ్చే చిత్రాల్లో హాస్యం ఉండడంలేదని అన్నారు. కుటుంబ సమేతంగా వెళ్లాలంటే చిత్రాలు లేవన్నారు. తాను కుటుంబంతో సినిమాకు వెళ్లాలన్న యాక్షన్ మూవీస్ ఎక్కువ అయిపోయాయని, నవ్వుకునే సినిమాలు తగ్గిపోయాయని అన్నారు. ఈ చిత్రానికి క్యారెక్టర్లను ఎంచుకునే సమయంలో ప్రియదర్శిని మాత్రమే ఆ పాత్రలో ఊహించుకున్నానని చెప్పారు.

ఇ డిఎస్‌సిలో అవకాశం కల్పించాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తెలంగాణలో వలే వయోపరిమితిని.46 సంవత్సరాల వరకు పెంచి 2024 డీఎస్సీ అభ్యర్థులందరికీ ఇ డిఎస్‌సి రాసుకునే అవకాశాన్ని కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆంధ్రప్ర దేశ్ డీఎస్సీ అభ్యర్థులు బుధవారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. తాము 2024 డిఎస్‌సిలో దరఖాస్తు పెట్టుకొని డీఎస్సీ రాయడానికి అర్హత సాధించి ఉన్నామని, అదే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చిన కారణంగా డీఎస్సీ వాయిదా పడిందని చెప్పారు. గత డీఎస్సీ లో అప్లై చేసుకున్న అభ్యర్థులందరికీ ఈ డీఎస్సీ రాయడానికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తమ విజ్ఞప్తిని తెలియజేయాలని కోరారు.



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఫణీంద్ర

విజయవాడ రూరల్ : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి ఫణీంద్ర కుమార్ నియమితులయ్యారు. కేంద్రమంత్రి రాం దాస్ అత్వాలే ఆ పార్టీ నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వెంకట స్వామి ఆదేశాల మేరకు మంగళవారం విజయ వాడలోని ఆ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మా రెడ్డి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా ఫణీంద్ర కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి అత్వాలే, నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వెంకట స్వామి, దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్‌డి అజయ్ ప్రసన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ పి ఐ ఏపి రాష్ట్ర నాయకులు పత్తి పాటి రవిశంకర్, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాందోళనలతో రోడ్డు నిర్మాణం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 49, 50 డివిజన్ పరిధిలోని నన్నే సాహెబ్ వీధిలో నాలుగు నెలల క్రితం ప్రారంభించిన రోడ్డు నిర్మాణ పనులు మధ్యలో నిలువుగా చేయడంతో స్థానిక ప్రజలు రాకపోకలు సాగించే క్రమంలో తీవ్ర ఇబ్బందులను ప్రమాదాలను ఎదుర్కొన్నారు. ఈ విషయమై సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ ప్రజాందోళనతో నిరసన తెలియజేయడం ద్వారా ప్రజల సంతకాలను సేకరించి మున్సిపల్ కమిషనర్‌కి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా స్పందించిన కమిషనర్ ధ్యానచంద్ వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం డివిజన్‌లో సత్యబాబు పర్యటనలో కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో యూనిటీ సెక్రటరీ జలీల్, స్థానిక సిపిఎం నాయకులు జి దుర్గారావు, గుర్రప్ప, ఎస్కే సలీం పాల్గొన్నారు.



పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

నేతల దృష్టికి తెచ్చిన ఉపాధి కార్మికులు


ఉంగుటూరు మండలంలో...

ప్రజాశక్తి-మొవ్వ : జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో మొవ్వ మండలం కోసూరు గ్రామంలో పర్యటించి ఉపాధి కార్మికులను కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 8 వారాలు చేసిన పని దినాలకు వేతనాలు ఇంతవరకు అందలేదని, పని ప్రదేశంలో మంచినీరు, మెడికల్ కిట్లు, టెంటు సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు అందటం లేదని, పలుగు, ఇతర పనిముట్లు ఇవ్వటం లేదని, పనిదినాలు ఎవరికి కూడా వంద రోజులు చూపటం లేదని, ఉపాధి కార్మికులు సంఘం నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా కష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు మాట్లాడుతూ ఉపాధికార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొడాలి శ్రీనివాసరావు, కొడాలి కరుణాకర్ రావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు :** పెంచిన ఉపాధి వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకు రాలు రాణి అన్నారు. బుధవారం మండలంలోని లంకపల్లి , మదిరపాడు గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాణి కూలీలతో మాట్లాడుతూ కూలీలకు వేతనాలను 300 వందల రూపాయలకు పెంచాము అని చెబుతున్న మాటలు అమలైతేనే నమ్మగలమని అన్నారు. అమలు చేసి బకాయిలను తక్షణమే విడుదల చేసి ప్రభుత్వం తమ చిత్తు సుద్ధిని నిరూపించుకోవాలి డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కనీసం రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. కీర్తి అన్నారు. బుధవారంఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీసం 600 రూపాయలు ప్రభుత్వాలు ఇవ్వాలని కోరారు. పని ప్రదేశాల్లో కార్మికులకు టెంటు తాగునీరు మెడికల్ కిట్టు వంటి వసతులు ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కాటూరి ఏసు పాదం సిఐటియు నాయకులు బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మండల పరిధిలోని బోడగుంట ఉపాధి హామీ కార్మికుల సమస్యలును బుధవారం మోపిదేవి మండల సిపిఎం కమిటీ కార్యదర్శి రాజశేఖర్ మండల కమిటీ సభ్యులు కొమ్ము జైరావు క్షేత్ర స్థాయిలో వెళ్ళి పరిశీలించారు. ఎండ తీవ్రంగా ఉంటుందని ఫీల్డ్ అసిస్టెంట్లు షామియానా ఏర్పాట్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశం లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని కూలీలకు సూచించారు.**ప్రజాశక్తి - గుడివాడ :** ఉపాధి కూలీలకు రోజుకు రూ.600లు చెల్లించి 200 రోజులు పని కల్పించాలని సిఐటియు కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.సీ.పీ.రెడ్డి డిమాండ్ చేవారు. బుధవారం గుడివాడ రూరల్ మండలం చౌటపల్లి గ్రామంలో ఉపాధి కార్మికులను కలిసి వాళ్లసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజనితో పాటుగా ఆర్సిపి రెడ్డి మాట్లాడుతూ పంట కాలువలో తూడును యంత్రాలతో కాకుండా కార్మికులతో తొలగించాలని కోరారు. ఇటీవల తూడు తొలగించిన రెండు వందల మంది కార్మికులకు బకాయి వున్న రెండు వారాల కూలిని తక్షణమే చెల్లించాలని డిమాండు చేశారు. మేడేపల్లి ప్రసాదు, వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మి, సబ్బారావు, రాణి తదితరులు పాల్గొన్నారు.


మొవ్వ మండలంలో...


గుడివాడ మండలంలో..


ఉయ్యూరు మండలంలో..



చుక్కా రామయ్య ఐఐటి గ్రాండ్ టెస్ట్‌లో 'త్రివేణి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 8వ తేదిన జరిగిన చుక్కా రామయ్య ఐ.ఐ.టి గ్రాండ్ టెస్ట్‌లో త్రివేణి విద్యార్థిని, విద్యార్థులు ప్రభంజనం సష్టించారని పాఠశాల డైరెక్టర్ ఎన్.శివశంకర్ తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన గ్రాండ్ టెస్ట్‌లో ఆరవ తరగతిలో ప్రథమ బహుమతి ఒకరు, ద్వితీయ బహుమతులు 5గురు, తతీయ బహుమతులు 4గురు విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు సాధించారు. ఏడవ తరగతిలో ప్రథమ బహుమతులు 5, ద్వితీయ బహుమతులు 6, తతీయ బహుమతులు 6 గురు విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు సాధించారు. ఈ విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థిలకు మోడల్స్ మరియు ప్రశంస పత్రాలతో త్రివేణి స్కూల్ డైరెక్టర్ యన్. శివ శంకర్ బుధవారము అభినందించారు.



ఎఎన్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ ప్రపంచ పుస్తక దినోత్సవం అనేది మనం పుస్తకాల పట్ల మరింత శ్రద్ధ చూపి, చదవడంద్వారా తెలివైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కళాశాల కార్యదర్శి కె.ఎస్. అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు కలిసి పుస్తకాలు చదవడం, గ్రంథాలయాలను సందర్శించడం మరియు పుస్తకాలపై చర్చలు జరపడం ద్వారా వివిధ అంశాలపై వారి జ్ఞానాన్ని మెరుగుపరచుకోవడానికి క్రమం తప్పకుండా లైబ్రరీని సందర్శించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కే. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్ పద్మజ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లీశ్వరి మృతికి నివాళి

ప్రజాశక్తి ఘంటసాల : టీడీపీ సీనియర్ బీసీ నాయకులు మోర్ల ప్రసాద్ సతీమణి మల్లీశ్వరి అనారోగ్యంతో శనివారం మృతి చెందగా చల్లపల్లిలో ఆమె భౌతిక కాయాన్ని సిపిఎం నాయకులు మంగళవారం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ యద్దనపూడి మధు, సీనియర్ నాయకులు కామ్రేడ్ వెనిగళ్ళ వసంతరావు , నంద్యాల ప్రభు, వాకా రామచంద్రరావు, కలపాల దానయ్య, మండల కమిటీ సభ్యులు మేడేపల్లి వెంకటేశ్వరరావు, కామ్రేడ్ మహమ్మద్ కరిముల్లా, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పరుచూరి జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.



'స్రవంతి' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-గన్నవరం : టెన్త్ ఫలితాలలో గన్నవరం స్రవంతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ప్రభంజనం సష్టించారు. పాఠశాల అత్యధిక మార్కులు 590 యం. ప్రణీత అనే విద్యార్థిని సాధించింది. జి. శిరీష రాణి 587 మార్కులు, వై. శ్రీదేవి 586 మార్కులు, డి.అజయ్ అంటోని 586 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ వివరించారు.

వాణి విద్యానికే సత్తా : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మరోసారి సత్తా చాటారు బాపులపాడు మండలం వీరవల్లి వాణి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులు. షేక్ జలీల హ 590, జీ శ్రావ్య శ్రీ 589 మార్కులు సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ నందిగం రవికుమార్ అభినందించారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని రైతు సేవ కేంద్రంపరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించా మని వ్యవసాయ అధికారులు తెలిపారు. సంబంధిత రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలని కోరారు. గోనెసంచుల కొరత ఉన్నప్పటికీని రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు పంపామన్నారు.

గుడివాడలో పలు విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభ





ప్రజాశక్తి - గుడివాడ : బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో స్దానిక విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి కోరుకొండ ప్రేమ్ కుమార్ అత్యధికంగా 597/600 మార్కులతో టౌన్ ఫస్ట్, కె.వర్షిత 596/600 మార్కులతో సెకండ్ ర్యాంక్ సాధించినట్లు పాఠశాల ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. మొత్తం 917 మంది విద్యార్థులు పరీక్షకు హజరుకాగా, అందరికి ఫస్టు క్లాసులు సాధించారని తెలిపారు. 26మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించగా, 162మంది విద్యార్థులు 580కి పైగా, 376మంది విద్యార్థులు 570 మార్కులు పైగా, 546మంది విద్యార్థులు 560కి పైగా. 663మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారన్నారు. 917 మంది విద్యార్థులలో 856 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించటం ఓ రికార్డ్ అని పేర్కొన్నారు. విద్యార్థులను, స్కూల్ ఛైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అభినందించారు.

విద్యావికాస్' విజయ దుందుభి : విద్యావికాస్ మరోసారి విజయదుందుభి మోగించిందని విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు తెలిపారు. అత్యధికంగా 590 మార్కులతో కొల్లారెడ్డి పూర్ణిమ ప్రథమ స్థానం, 588 మార్కులతో సంకురాత్రి నాగసాయి ద్వితీయ స్థానం మరియు 584 మార్కులతో పెరుమాళ్ళు తరణీసాయి తతీయ స్థానం సాధించారనొ పేర్కొన్నారు. అలాగే వరుసగా నాలుగవ సారి కూడా విద్యావికాస్ ఆల్ ఫస్ట్ క్లాసులు సాధించడమే కాక 15మంది 550 పైబడి మార్కులు సాధించారన్నారు. విజయాలు సాధించిన చిన్నారులను విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, అకడమిక్ డైరెక్టర్ వెల్లంకి రేష్మా చౌదరి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కొమ్మినేని నిష్టాత్‌లు అభినందించారు.

అలాగే విద్యాలయ పాఠశాల కుప్పిలి కష్ణ మణికుమార్ విద్యార్థికి 586 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారనిడైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. విద్యాలయ విద్యార్థులు 550 మార్కులు దాటిన వారు 14 మంది, 500 మార్కులు దాటిన వారు 40 మంది, ప్రథమశ్రేణిలో 88, ద్వితీయ శ్రేణిలో 4, తతీయశ్రేణిలో ఇద్దరు మార్కులను సాధించారన్నారు. విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శాంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

విశ్వవిజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ : విశ్వ విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు టి. నాగ లిఖిత 593/600 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్‌గా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రాంబాబు తెలిపారు. బి.ఈశ్వర్, ఏ.సమీర్ యిద్దరు విద్యార్థులు 578/600 మార్కులతో పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానం, జి.హృత్తిక్ వర్మ 570/600 మార్కులతో తతీయ స్థానం పొందారు. 26మంది విద్యార్థులు 500 మార్కులు అధిగమించారని అన్నారు.

వికాస్ రెయిన్‌బో విజయకేతనం : వికాస్ రెయిన్‌బో విద్యార్థులు చందల నాగ రిషికా 571/600 మార్కులతో ప్రథమ స్థానం, అబ్దుల్ హమదూనీషా 570/600 మార్కులతో ద్వితీయ స్థానం, గుంటూరు భావన గాయత్రి 568/600 మార్కులతో తృతీయ స్థానం సాధించారని పాఠశాల ఛైర్మన్ పుట్టి శ్రీరామచంద్రశేఖర్ తెలిపారు.


విద్యాలయ పాఠశాల విద్యార్థులు

జిల్లా పరిషత్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - నందిగామ : నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని కందుల తేజస్వీ 569/600, పి.అంజలి 556 మార్కులు, అరిసెల హర్షిత 554 మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయలక్ష్మీ తెలిపారు.



శారదా ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రతిభ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని గాంధీనగర్‌లో ఉన్న శారదా ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 13 మంది విద్యార్థులు హాజరుకాగా.. వారిలో 11 మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని పాఠశాల సెక్రటరీ కుందా రామనారాయణ, ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్ మూర్తి తెలిపారు. మొత్తం మీద 82శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. జె.ప్రవీణ్ 526, బి.సాయిసాత్విక్ 520 మార్కులతో ఉత్తీర్ణత సాధించగా.. మిగిలిన విద్యార్థులకు 500 మార్కులు దాటినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

కృష్ణచైతన్య ప్రభంజనం





ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృష్ణలంకలోని కష్ణచైతన్య పబ్లిక్ స్కూలు విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారు. తుమ్మలపల్లి మహేశ్వరి 600/594 మార్కులు, సానికొమ్ము కమల్ సాత్విక్ 586, ముక్కుమాల సాయి సాహిత్య 583 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. పరీక్షల్లో మంచి మార్కు లు సాధించిన విద్యార్థులను కృష్ణ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్.ప్రవీణ్‌రెడ్డి అభినం దించారు. తుమ్మలపల్లి మహేశ్వరి 594, సానికొమ్ము కమల్‌సాత్విక్ 586, ముక్కుమాల సాయి సాహిత్య 583 మార్కులు సాధించి మంచి ఫలితాలు సాధించారన్నారు. తమ పాఠశాలకు చెందిన 52 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారని వివరించారు.

28 నుండి స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు

ప్రజాశక్తి - విజయవాడ : మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన ఈనెల 28వ తేదీ నుండి నెల రోజులపాటు స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు నిర్వహించనున్నారు. విజయవాడ గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ తరగతులకు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.400గా నిర్ణయించారు. ప్రతి రోజూ ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు ట్రైనర్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.రత్నకమల్ బాబు శిక్షణ ఇస్తారు. వివరాలకు సెల్ నెంబర్లు 939 8526 793, 949 0098 408 సంప్రదించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

కొత్తపేట పిఎస్ పరిధిలో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేట పోలీసుస్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 5 నుండి 8 గంటల వరకు పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇన్చార్జి డిసిపి జి.గుణ్ణం రామకృష్ణ, పశ్చిమ ఎసిపి కె.దుర్గారావు, పశ్చిమ జోన్ సిఐలు చిన్న కొండల రావు, గురుప్రకాష్, చంద్ర శేఖర్, ఉమా మహేశ్వరరావు, కృష్ణ మోహన్, లక్ష్మి నారాయణ తమ సిబ్బందితో 350 వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 50 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 640 ఫ్లాట్లను తనిఖీ చేసి ఐరీస్ వాహనం ద్వారా 128 మందిని తనిఖీ చేసి ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.

చిగురుపాటి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విజయ దుందుభి



విజయవాడ : వి.సూర్య ప్రసన్న 595/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గానూ, స్టేట్ 6వ ర్యాంకు సాధించింది. జి.హైందవి, పి.మధుహాసిని 589 మార్కులతో స్కూల్ సెకండ్, పి.వెంకట నాగ చైతన్య 587 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. 580 మార్కులకు పైగా సాధించినవారు 10 మంది, 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 45 మంది, 137 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా సాధించినవారు 87 మంది విద్యార్థులు అని తెలిపారు. సూర్యప్రసన్నను స్కూల్ డైరెక్టర్ కె.వి.రమణరావు పుష్పగుచ్ఛంతో సత్కరించారు.



శ్రీరామ్ హైస్కూల్ విజయబావుటా

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని శ్రీరామ్ హైస్కూల్ విద్యార్థులు విజయ బావుటా ఎగరవేశారు. అత్యద్భుత ఫలితాలు సాధించి ముందు వరుసలో నిలిచారు. 600/590 మార్కులు గొట్టిపాటి వైష్ణవి, ఓ జాహ్నవి సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో విజయ కేతనం ఎగురవేసిన సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీరామ్ స్కూల్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబరాలు చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ బోను సురేష్ కుమార్, డైరెక్టర్ బి మాధురి అభినందించారు. 97.12 శాతం మేర ఉత్తీర్ణత సాధించినట్లు సురేష్ కుమార్ తెలిపారు. 550 మార్కులకు పైగా 34 మంది, 500 మార్కులు పైబడి 77 మంది, 153 మందికి ఫస్ట్ క్లాసులు వచ్చాయన్నారు.

'శ్రీ చైతన్య'కు రికార్డు స్థాయి ఫలితాలు



శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీ కృష్ణ తెలిపారు. నగరంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. విజయవాడ జోన్‌లో అత్యధికంగా 597 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించారని తెలిపారు. గుత్తికొండ నేహా, వీరంకి వర్ష, మనోజ్ సుంకర, గాజుల మోనికా చంద్ర నలుగురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. 596 మార్కులతో ఏడుగురు విద్యార్థులు, 595 పైన 24 మంది విద్యార్థులు, 590 పైన 182 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 580 పైన 647 మంది విద్యార్థులు, 550 పైన 1695 మంది విద్యార్థులు మార్కులు సాధించారని అన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ





ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో బాలురు 293 మంది పరీక్షలకు హాజరువగా 221 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతా శాతం 75శాతం, బాలికలు 215 మంది పరీక్షలకు హాజరవగా 166 మంది ఉత్తీర్ణత సాధించారు.. ఉత్తీర్ణతా శాతం 77శాతం మొత్తం విద్యార్థులు 508 మంది విద్యార్థులకు 387 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఉత్తీర్ణతా శాతం 76శాతంతో ఫలితాలు సాధించారు. మండల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి షేక్. రిజ్వానా 575 మార్కులు సాధించి మండలం టాపర్‌గా నిలిచారు, ఈ విద్యార్థి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వత్సవాయి విద్యార్థి, మండల రెండో టాపర్‌గా యం.శ్రీశాంత్ రెడ్డి (568) నిలిచారు, భీమవరం విద్యార్థి మండలం మూడవ టాపర్‌గా కె.ఉదయ్ కుమార్ (567) నిలిచారు.

ఉత్తీర్ణత సాధించిన కవలలు




ప్రజాశక్తి - కంచికచర్ల : తండ్రి ప్లాస్టిక్ సామాన్లు అమ్ముతూ జీవనం కొనసాగిస్తుండగా, తల్లి అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న హనుమంతురావు ఉమా దంపతుల కవల పిల్లలు నందికట్ల కుందన్ వెంకట నాగ శ్రీ సాయి పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 587 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, నందికట్ల కుందన్ వెంకట నాగ శ్రీ 584 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఇరువురు కంచికచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి ఇంతటి ఘన విజయం సాధించటంపై ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. మండలంలో 407మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 269 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవ్వగా 66శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. కంచికచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 109 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 73 మంది విద్యార్థులు 67శాతంతో ఉత్తీర్ణత సాధించారు. పరిటాల జిల్లా పరిషత్ పాఠశాలలో 77 మందికి 52 మంది 67శాతంతో ఉత్తీర్ణత సాధించారు. ఈ స్కూల్లో ఎస్‌కె కుర్షిద్ 549 మార్కులతో ప్రథమ స్థానం, ఆర్.నాగలక్ష్మి 524 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. గొట్టుముక్కల హై స్కూల్లో 19 మందికి 11మంది 58శాతంతో ఉత్తీర్ణ సాధించారు. 540 మార్కులతో జి.వసంత్, 530 మార్కులతో బి.రేణుక ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. మొగులూరు హైస్కూల్లో 55 మందికి 37 మంది 67శాతంతో ఉత్తీర్ణత సాధించగా, ఎస్‌కె యాస్మిన్ 560, ఎస్.కె రిజ్వాన్ 552 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. గని ఆత్కూరు హై స్కూల్లో 22 మందికి 17 మంది 77శాతంతో ఉత్తీర్ణత సాధించగా, ఎస్ కే ముబీనా 498, 466 మార్కులతో పులి శివాజీ ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. పెండ్యాల హై స్కూల్లో 83 మంది విద్యార్థులకు గానూ 47 మంది 57శాతం తో ఉత్తీర్ణత సాధించగా, ఎస్కే ఆస్మాబానో 514 మార్కులు ఎస్ కె అతిఫ్మెహది 481 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించారు. గండేపల్లి హైస్కూల్లో 42 మందికి 32 మంది76శాతంతో ఉత్తీర్ణత సాధించి, ఐ.హారిక 546, బి.సంధ్య 532 మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినట్లు ఎంఈఓ బాలాజీ తెలిపారు.

వికాస్ టెక్నో విద్యార్థుల రికార్డు

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని వికాస్ టెక్నో స్కూల్‌లో 590/600 మార్కులతో ప్రథమ స్థానం దంతాల లక్ష్మి ప్రియ 584/600 బత్తుల అమృత సాధించారు. సిద్ధార్థ హైస్కూల్ నుంచి 584/600 కె.డింపుల్ అశ్లేష్ 582/600 హార్దిక్ ప్రథమ ద్వితీయ స్థానం సాధించారు. జిల్లా పరిషత్, వివిధ గురుకుల పాఠశాలల నుండి 390 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 72 శాతంతో 281 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. నరసాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని బి.మనీషా 553 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో సాధించింది. పుట్రేల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కంపా సోఫీ 547 మార్కులతో మండలంలో రెండో స్థానం, విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.కళ్యాణి 537 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. నరసాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల 97 శాతం పాస్ పర్సంట్‌తో మండలంలో ప్రథమ స్థానంలో ఉండగా విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 46 శాతం పాస్ అయ్యారు.

'శ్రీ సెవెన్ హిల్స్' స్కూల్ విజయకేతనం






విజయవాడ : 2024-25 విద్యా సంవత్స రంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సీతారాం పురం, శ్రీ సెవెన్ హిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పరీక్షకు హాజరైన 36కు 36 మంది (100/ శాతం) ఉత్తీర్ణుల య్యారని స్కూల్ ప్రిన్సిపల్ డి.సునిత తెలిపారు. ఎం భువన భార్గవికి 600 మార్కులకు 590 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. కె.సంతోష్‌కు 589 మార్కులతో స్కూల్స్ సెకెండ్, కె.దుర్గా భవాని 589 మార్కులతో స్కూల్ థర్డ్ వచ్చిందన్నారు. పరీక్ష హాజరైన 36 మందిలో 20 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. తెలుగు, మ్యాథ్స్, సైన్స్ ,సోషల్ సబ్జెక్టులలో మా విద్యార్థులు నూటికి నూరు శాతం మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. హిందీ సబ్జెక్టులో 100/99, ఇంగ్లీషులో 100/98 మార్కులు సాధించినట్లు తెలిపారు.



రాకేష్ పబ్లిక్ స్కూల్ ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎస్‌ఎస్‌ఎల్‌సి పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలను రాకేష్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. స్థానిక కెఎల్ రావు నగర్‌లోని రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం విడుదల చేసిన ఎస్‌ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలను సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్విరావ్ బుధవారం తెలిపారు. మా విద్యార్థి ఎం.డి.వజిహ తరుణ్ 600/587 మార్కులతో ప్రథమ స్థానంలోను, 577 మార్కులతో ఎన్.జ్యోత్స్న, అపర్ణ, 569 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, ఎమ్‌డి మీదత్ అహ్మద్ తృతీయ స్థానంలోనూ నిలిచారు.

నారాయణ విద్యార్థుల విజయభేరి



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్-ఎస్‌సి ఫలితాల్లో రెడ్డిగూడెం నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 22 మంది విద్యార్థులు పరీ క్షకు హాజరవగా 21 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధిం చారు. వీరిలో తన్నీరు అనురాధ 567/600 పాఠశాలలో మొదటి స్థానం సాధించారని ప్రిన్సిపాల్ యు.రాధాకృష్ణరెడ్డి, కరెస్పాండెంట్ యు.కోటిరెడ్డి తెలిపారు.